# కామోద్రేకి

శ్రీ కొత్త రామలింగయ్య

శ్రీధరరావు గొప్పపేరు కెక్కిన క్రిమినల్ లాయర్లలో నొకడు. అతని చేతులోపడ్డ యెంత చెడ్డ కేసైనా నెగ్గి తీరాల్సిందే అనుకుంటారు అందరూ. యిందువల్ల ఆ వూళ్లో వ్యభిచారం, హత్య, విషప్రయోగాలు, చోరీలు మొదలైన కేసుల్లో నేరస్థు లయిన వాళ్లంతా తిన్నంగా శ్రీధరుని దగ్గరకే హాజరు అవుతున్నారు. యీ ప్రజాబృందముతో పని మిక్కుటముగా వుంటూ వుండేది.

△ △ △

టోటల్ మీద క్రిమినల్ లాయర్లని పేరుపొందిన వాళ్లలో ఒకడు. శ్రీధరుడు కాలేజీలో చదువుతున్న రోజులలో నే గ్రంథకర్త అని పేరు. చదువు పూర్తి అయి లాయరు గిరి చలాయిస్తూన్న రోజులలో అది అపరిమితంగా విజృంభించింది. కోర్టులో క్రిమినల్ లాయరని పేరు యెక్కువవుతూన్న కొద్దీగోడలు దూకుతున్నాడనే పేరుకూడా పెరుగుతూ వచ్చింది. ఈ అగాయిత్యాలు యెంతకాలం అవకాశం వుంటుంది చివరకో చిల్లర విషయంలో ఆ గ్రామంవదలి రాజమండ్రీకి మార్చాల్సి వచ్చింది—

శ్రీధరుడు కామోద్రేకి అయినా బ్రతుకు తెరువై పోతుందనే భీతితో అగాయిత్యాన్ని కొంతవరకు అరికట్టాడు. కాని అయిదుగురు పిల్లలున్నా, అల్లరి చేష్టలు పూర్తిగా అణిచివేయడానికి శక్తిలేకపోయింది. అందుచేత కోర్టునుండి రాగానే వేళాపాళా లేకుండా సుశీలను యేదోవిధంగా ఒక అల్లరి పెట్టుతూ వుండేవాడు. సుమయా సమయాలు లేకుండా కామోద్రేకి అయి భర్త పెడుతూవున్న కష్టాలు యెక్కువైనా పేరుపోకుండా యేదో పడివుండటం యే పదివేలు అనుకొని కసుకు కొంటూనో, విసుకుకొంటూనో భర్తచేసే అగాయిత్యాలు భరిస్తూవుండేది.

△ △ △

శ్రీధరుడు కాకినాడ కోర్టు పనిమీద వెళ్లిన మూడవ రోజున శ్రీధరుని కుమార్తె చారుబాల పుట్టింటికి వచ్చింది. అత్తవారింటికి వెళ్లిన నాల్గుయేండ్లకు చారుబాల మొదటి సారి పుట్టింటికి రావడం.

చారుబాల పూర్తిగా మారిపోయింది. ఆమె శరీరం తల్లి శరీరంలా స్థూలమైంది. పూర్వం కురుచగావుండే, కురులు యిప్పుడు చాలా నిడుపుగా పెరిగి తల్లి వెంట్రుకలలాగే చేతికి లొంగకుండా వున్నాయి. ఆమె కంఠం, దేహం, తల అన్నీ మూడుమూర్తులా తల్లిని పోలి వున్నాయి. ఆమెను చూస్తే తల్లిని చూడనక్కరలేదు. అకస్మాత్తుగా చూస్తే తల్లి కూతుళ్లను ఆనవాలు పట్టలేరు.

చారుబాల వచ్చిన మరునాడు మంగళవారవు పేటలో చుట్టాలింట్లో వివాహం. కూతుర్ని వెంటబెట్టుకొని వెళ్లా లనుకొంది సుశీల, కాని చారుబాల బడలికగా వుండటంచే ఆచార్ని యింటిలో వుంచి మిగతా పిల్లల్ని వెంట బెట్టుకొని సాయంకాలం 4 గంటలకు సుశీల పెండ్లివారి యింటికి వెళ్లింది.

తల్లి వెళ్లిన తరువాత చారుబాల నూనె రాసుకొని నల్గు బెట్టుకొని తీరికగా అభ్యంగ స్నానం చేశింది. ఆచారి ఆడుకోవటానికి వీధిలోకి పోయాడు. చారుబాల తల తుడుచుకొని పెట్టెలో చీరతీసి కట్టుకోవడానికి మేడమీదకు వెళ్లి యెవరూ లేకపోవటంచేత చీర ధరించటానికి తలుపు దగ్గరగా వేశింది.

△ △ △

చీకట్లు అప్పుడే ప్రాకులాడుతున్నాయి. ఆచారి ఆటలహడావిడిలో యింటిమాట మరచిపోయేడు.

ఆ సమయంలో శ్రీధరుడు కాకినాడనుండి తిరిగి వచ్చేడు. యింట్లో పిల్లల అలికిడి లేదు. చేతులోవున్న ట్రంకుపెట్టె ప్రక్కనున్న డ్రాయిరుమీదపెట్టి కోటువిప్పి కూరువాను తగిలించాడు. భార్య మేడమీద వుంటుందనే వూహతో, ఆ లేజీకటిలో పిల్లి అడుగు లేసుకుంటూ మేడ

మీదకు వెళ్లేడు. గదితలుపులు ఓరగా వేశివుండటం చూశి కొంచెం తొంగిచూచాడు.

ఎదురుగావున్న అద్దంలో ప్రతిబింబం ప్రత్యక్షమైంది. ఆమె చారుతర నేత్రాలు, చక్కగా కొనతిరిగిన శ్వేత బుజాలు, వున్నతమైన వక్షస్థలం, గాజులు గలగలనాగంతో గూడిన ఆ దీర్ఘ బాహువులు, వీటియొక్క మోహనాకారం అతనికి ఆ మసకచీకటిలో సాక్షాత్కరించింది. అతని కా ప్రతిబింబం చాలా అట్రాక్షన్‌గా కనిపించింది. అంతలో 'ఈమె చారుబాలేమో!' అన్న తలంపు వచ్చింది అతనికి కాని కామోద్రేకి కావడంచేత 'అయితే నేం' అనే మొండిధైర్యం గల్గింది. ఆ మొండి ధైర్యంతో, ఆ కామోద్రేకంలో, ఆ మోహాంధకారంలో, వెనగా ముందూ ఆలోచించకుండా, మెల్లగా గదిలో ప్రవేశించి, ఆమె వెనుకనుండి చేతులు పోనిచ్చి గట్టిగా ఆలింగనం చేసుకొన్నాడు.

చారుబాల ఆ విస్మయాకుల హృదయంలో, భీతిహరిణి వలె వుక్కిరిబిక్కిరి అయిపోతూంది. శ్రీధరుడామెను తిర్గనీయటం లేదు. గుండెలమీద—భారం ఆమెఉశ్వాస నిశ్వాసాలకే కష్టమై పోతూంది. చారుబాల యెలాగో కొంచెం ధైర్యం తెచ్చుకొని కంపితస్వరంతో 'ఎవరది? అయ్యో!! అంది.ఆమాటలకు శ్రీధరుడు వుత్సాహముతో వుబికిపోయి, మరింత వుషారులో 'ఇంకెవరు'? నీ చిత్తచోరుడు శ్రీధరుడే అన్నాడు. ఆమె అతనిపట్టు వదల్చుకొని కళ్లు నులుముకొంది. అబద్ధంకాదు—భ్రమ కాదు—తన్ను పట్టుకొంది. తన్ను ముద్దాడింది—తన తండ్రి—తనకన్న తండ్రి—తండ్రి- శ్రీధరుడే! శ్రీధరుడామెను వదలటంలేదు.అతడు కామాంధకారంలో మున్గిపోయాడు.యెలాగైనా తప్పించుకోవాలని కొంచెం ఆలోచించింది. ప్రక్కబల్లపై వున్న ఫ్లవర్‌పాట్‌ను తీసుకొని శ్రీధరుని శిరస్సుపై కొట్టింది. ఫ్లవర్‌పాట్ ముక్కలయింది. గదిఅంతా ప్రతిధ్వనించింది. ఆ దెబ్బతో శ్రీధరుడు చారుబాలను వదలిపెట్టాడు. చారుబాల పులినోటనుండి తప్పించుకొన్న లేడి పిల్లలా ఒక్కచెంగున గదిలోనుండి యీవలపడింది—శ్రీధరుని శిరస్సు గాయపడింది. రక్తం స్రవించడంచేత అతని దుస్తులన్నీ రక్తవర్ణాన్ని దాల్చాయి.అతడు చేతితో గాయాన్ని అదిమి పట్టాడు. అతని హృదయంలో సందేహం గల్గింది. మరో క్షణానికి అది మాయమైపోయింది. పావుగంటవరకూ ఆ గదిలో తచ్చాడుతూ వున్నాడు. శ్రీధరుడు ఆవేగంలో మేడ దిగి తిన్నగా పెరటివైపు దారితీశాడు. అంతలో వీధితలుపు చప్పుడు 'అమ్మా! చారుబాలా!, అని వినబడింది—

శ్రీధరుడు నిశ్చేష్టితుడయ్యాడు. అతనికి యేమీ తోచడుటంలేదు. గతమంతా అతనిముందు హాజరయింది. ఆ ఆలోచనావస్థలో అతి మెల్లగా అడుగులు ముందుకు పడ్డాయి. వీధితలుపుగడ తీశాయి చేతులు. సుశీల తలుపుతీసుకొని లోపల ప్రవేశించింది. ఎదుట రక్తంతో కూడిన దుస్తులతో, గాయపడ్డ శిరస్సుతో శ్రీధరుని వికృతాకారం కనిపించింది.

సుశీల నిర్ఘాంతపడిపోయింది. ఆమె సర్వావయవాలు కంపించిపోతున్నాయి. కంపితస్వరంతో చారుబాలా! చారుబాలా! ఇలారా? అంటూ ఎలుగెత్తి పిల్చింది. శ్రీధరుడు శిరస్సు వంచుకొని నిల్చున్నాడు మాటాలేదు మన్నూలేదు. చారుచాలా! చారుబాలా! అన్న పిలుపులతో యిల్లంతా ప్రతిధ్వనిస్తోంది. పొరిగిండ్లకు నౌకర్లను పంపించింది. చారుబాల జాడ యెక్కడాలేదు.

△ △ △

తెల్లవారింది. అంతా తేటబడింది. గోదావరి పడవల రేవులో తేలిన శవం అంటూ కొందరు జనులు ఒక స్త్రీ వ్యక్తిని తీసుకొనివచ్చారు.


## చేతిపనుల వర్తక రహస్యబోధిని

సబ్బులు, సెంటులు, పరిమళతైలములు, బాణసంచ అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 200 గలవు. ధర 1 రూపాయి. పోస్టుఖర్చులు 5 అణాలు.

**కొక్కోకము**

స్త్రీపురుష రహస్యములు 64 చిత్రపటములతో 270 పేజీలుగల పెద్దపుస్తకము. ధర రు 1-0-0. పోష్టు ఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు. శయ్యాగృహ మర్మములు గలవు.

**ముద్దులు మర్మములు**

పడకటి ముచ్చటలు, రతిసంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 8 పటములతో 148 పేజీలుగల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోష్టు ఖర్చులు 0-5-0. కొక్కోకము, ముద్దులు మర్మములు ఒకేదఫా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

మహారాజ పుస్తకశాల,
అరుణాచలమొదలివీధి, 18 సీటు; మద్రాసు.